

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 12 నవంబర్ 2023 పేజీలు : 04


# ప్రజలకు గోనుగుంట్ల దీపావళి శుభాకాంక్షలు



**ధర్మవరం టౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. అమ్మవారి కోపాగ్నికి దుష్టులు నాశనం కావాలని ఆయన కోరుకున్నారు. అమ్మవారి కరుణా కటాక్షాలతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. పంచభూతాల సహకారంతో వర్షాలు బాగా కురవాలని, తద్వారా రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు. అమ్మవారి కృపతో చేనేత పరిశ్రమ అభివృద్ధి చెందాలని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఆర్థికాభివృద్ధి చెంది వారిలో కొనుగోలు శక్తి పెరగాలని ఆయన ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రభుత్వం మారడంతో ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని రంగాల ప్రజలకు శుభం జరగాలని ఆయన దేవుణ్ని ప్రార్థించినట్లు తెలిపారు.

# సత్యసాయి జయంతి ఉత్సవాలకు రాష్ట్రపతి, గవర్నర్ రాక

- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి



ట్రస్ట్ ప్రతినిదులతో చర్చిస్తున్న ఎస్పి, సంయుక్త కలెక్టర్ 4లో...

# రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పర్యటనలు



చిన్నారి కశ్వితారెడ్డి మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

**అనంతపురం, నవంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు నియోకవర్గం ఆత్మకూరు, కనగానపల్లి మండలాల్లో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చిన్నారని కశ్వితరెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఆయన సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి నివాళులు అర్పించారు. అనంతపురం నగర శివారులోని రుద్రం పేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎలకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి కూతురు కశ్వితరెడ్డి మృతి చెందింది. అదే విధంగా రాప్తాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు జొన్నగిరి బాలపోతన్న తండ్రి నారాయణప్ప రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని కూడా ఎమ్మెల్యే పరామర్శంచారు.

నారాయణప్ప చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే



## సుందరీకరణ పేరుతో రాష్ట్రంలో

# ఆలయాలను కూల్చిన ఘనత చంద్రబాబుదే..

- రాష్ట్రంలో మళ్లీ వైఎస్ జగనే అధికారంలోకి వస్తారు - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి - శివకోటి ఆలయంలో ప్రత్యేక పూజలు





శివకోటి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి పాల్గొన్న దృశ్యాలు



**అనంతపురం, నవంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలందరూ సంతోషంగా ఉండాలని పూజలు చేశానని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు. అనంతపురం శివారులోని బెంగుళూరు రోడ్డులో ఉన్న శివకోటి ఆలయంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డితో కలిసి మహాకుంభాభిషేకం కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన శ్రీమతి స్వర్ణలతలు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ గిరిజమ్మ, అహుడా చైర్మన్ మహాలక్ష్మిశ్రీనివాస్, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ బోయ వీరాంజినేయులు, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ అశ్వర్థనాయక్, వైసీపీ నాయకుడు మధన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. సుందరీకరణ పేరుతో ఆలయాలను కూల్చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని, ఆరోపించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో ఆలయాల పైన ప్రత్యేక దృష్టి పెట్టి కోట్లాది రూపాయల ఖర్చుతో అన్ని జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు ఏ ముఖ్యమంత్రి చేయలేదన్నారు. శివకోటి ఆలయాన్ని కూడా సీఎం వైఎస్.జగన్ పునర్నిర్మాణం చేసినట్లు ఆయన గుర్తు చేశారు.

# బస్సుయాత్రను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న వేణురెడ్డి

**హిందూపురం, నవంబర్ 11 ప్రభాతవార్త**

ఈ నెల 15వతేదీన సామాజిక సాధికారిక బస్సుయాత్ర హిందూపురం చేరుకోనున్న సందర్భంగా బస్సుయాత్రను విజయవంతం చేయాలని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక భర్త వేణురెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో బస్సుయాత్రపై వైసిపి ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. బస్సుయాత్రలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాష, సినీనటుడు అలీతో తదితరులు పాల్గొంటారని పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద సాయంత్రం 4 గంటలకు బహిరంగసభ వుంటుందని కావునా వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మధుమతి, మారుతిరెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ జబీవుల్లా, పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్ సాదిక్, నాగరాజు పాల్గొన్నారు.

# వినాశక పాలన పోవాలి

- సంక్షేమ, అభివృద్ధి పాలన రావాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలి
- అన్ని వర్గాల ప్రజలు ఇదే కోరుకుంటున్నారు
- చంద్రబాబు అధికారంలోకి వస్తే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత







**చెన్నేకొత్తపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వినాశక పాలన పోయి సంక్షేమ, అభివృద్ధి పాలన, కావాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, ఇదే అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. శనివారం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో 3వ రోజు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఇం టి వద్దకు వెళ్లి ఇంట్లో ఎంత మంది ఉన్నారు.. వారు ఏఏ పథకానికి అర్హులు అన్నది చెప్పారు. టిడిపి ప్రకటించిన ఆరు పథకాల్లో ఏ ఏ పథకానికి అర్హులన్నది వివరించారు. అలాగే ప్రస్తుతం ప్రభుత్వంలో ఏఏ పథకాలు వస్తున్నాయి. రాకపోతే, ఎందుకు రాలేదని ఆరా తీశారు. చాలా చోట్ల అన్ని అర్హతలు ఉన్నా, ఏ దో ఒక కారణం చూపుతూ పథకాలు ఇవ్వడం లేదని సునీత దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. టిడిపి అధినేత చంద్రబాబు అన్ని ఆలోచించి ఆరు అద్భుత పథకాలు మేనిఫెస్టోలో పెట్టారని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దండు ఓబులేసు, మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, మాజీ మండల కన్వీనర్ రామకృష్ణరెడ్డి, మాడం సూర్యానారాయణరెడ్డి, ఈడిగ కేశవ, శీన, కోళ్ల సూరి, అమరేంద్రరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు అమరేంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలకు కృషి చేయాలి



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్



హాజరైన అధికారులు, తదితరులు

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 11 ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న డాక్టర్ జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎంతో గొప్పవని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శనివారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటి మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఉమాదేవి, మార్కెట్‌యార్డుచైర్మన్ ఫయాజ్‌బాష, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి మహమ్మద్‌రఫి, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో విద్యారంగం అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. దేశ ప్రజల ఐక్యతకు ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. 1992లో దేశ అతు న్నత పురస్కారం భారతరత్నను కూడా ప్రకటించారని అటువంటి మహోన్నత వ్యక్తి యొక్క అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా విద్యారంగం అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను నగర మేయర్, డిప్యూటి మేయర్లు, తదితరులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, కార్పోరేటర్ మొగల్ సైఫుల్లబేగ్, ఇషాక్, జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రెసిడెంట్ రిజ్వాన్, స్టేట్ మైనార్టీ జనరల్ సెక్రటరీ షేక్‌ఖాజా, మత పెద్దలు రఫిక్‌మౌలానా, నూర్‌బాష, సంఘం జిల్లా అధ్యక్షులు నిజాం, రహీం, ముతవల్లి మహమ్మద్‌రఫీ, ప్రభుత్వ ఖాజీలు, ముస్లిం మతపెద్దలు, ముతవల్లీలు, ఇమాంలు, మైనార్టీ సంక్షేమశాఖ ఉద్యోగులు, హాస్టల్ వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

# జనం మీదకు దూసుకెళ్లిన బొలెరో వాహనం ఇద్దరు మృతి,పలువురికి గాయాలు



రోడ్డుప్రమాదంలో మృతిచెందిన షఫీ,సూరప్ప



**ఆత్మకూరు నవంబర్ 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో శనివారం రాత్రి జనంపై బొలెరో వాహనం దూసుకెళ్లడంతో అక్కడికక్కడే ప్రమాద స్థలంలోనే సూరప్ప(50), షఫీ (40) అనే వ్యక్తులు మృతి చెందారు. గ్రామస్థులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామంలో పెళ్లి ఊరేగింపు కార్యక్రమం చేసే సమయంలో ప్రధాన రహాదారిపై ఉన్న జనంపై టమోట తీసుకెళ్లే బొలెరో వాహనం డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఊరేగింపులో ఉన్న వారిపై దూసుకొచ్చి అక్కడ ఉన్న పలువురుని బొలెరో ఢీకొన్నడంతో అక్కడక్కడే సూరప్ప, షఫీ మృతిచెందడం జరిగింది. పలువురుకి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరికి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ ఘటనపై తీవ్ర ఆవేశంకు గురైన గ్రామప్రజలు తమకు న్యాయం జరుగాలని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు సంఘటన స్థలంకు వచ్చి బాధితుల కుటుంబాలకు న్యాయం జరుగునట్లు చూస్తామన్నారు.

# కోడి కూత కూయగానే తెరుచుకుంటున్న బార్లు




సమయపాలన పాటించకుండా పివిఆర్ బార్‌లో మద్యం విక్రయాలు సాగిస్తున్న దృశ్యం

- కదిరిలో బార్ నిర్వాహకుల ఇష్టాను సారం
- రాత్రి వేళల్లో అధిక ధరలు
- మామూళ్ల మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు
- పత్రికల్లో కథనాలు ప్రచురితమైతే అధికారులకు పండగే..
- చర్యలు తీసుకోవాలని పలువురి డిమాండ్

*కదిరి, నవంబర్ 11 ప్రభాతవార్త*

*కదిరిలో మద్యం విక్రయాలకు వేలాపాల లేకుండా పోయింది. ఉదయం లేచింది మొదలు అర్ధరాత్రి వరకు మద్యం విప్రకయాలు సాగిస్తున్నారు. ప్రశ్నించేవారు.. తనిఖీ చేసేవారు కరువు అవడంతో బార్ నిర్వహకులు ఇష్టాను సారంగా ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. ఉదయం కోడి కూత కుయ్యగానే బార్లు తెరుచుకుంటున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు బార్లకు అనుమతులు ఉన్నాయి. కానీ ఉదయం 6 గంటలకే బార్లు తెరవడం, అర్ధరాత్రి దాటాక మూసి వేయడం చేస్తున్నారు. నిబందనలను పాటించని బార్లపై చర్యలు చేపట్టాల్సి ఉన్నా అలాంటి దాఖలాలు లేవన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.* వివరాలు 4లో...




02ATP27_02ATP27.qxd 11-11-2023 PM 10:45 Page 1



## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త**


నివాళులు అర్పిస్తున్న టిడిపి నేతలు

భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి, విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు ఎనలేనివని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు కొనియాడారు. శనివారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గ ఎన్టీఆర్ భవన్‌లో జయంతి వేడకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నాగేశ్వర్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి వేడుకల

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త**


కేక్‌ను కట్ చేస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి పురస్కరించుకుని శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్ ఆశీస్సులతో కళ్యాణదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం పట్టణంలో టి సర్కిల్‌లో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్పోరేషన్ డైరెక్టర్లు, వైఎస్ఆర్‌సిపి మహిళా నాయకురాలు, సచివాలయ కన్వీనర్లు, డీలర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

**- ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం పేరిట ఇంటింటికి వైసిపి**

**కంబదూరు,నవంబర్ 11,ప్రభాతవార్త:**


కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని వైసిపి నాయకులు పేర్కొన్నారు. కంబదూరు మండల కేంద్రంలోని ఓబయ్య కాలనీలో శనికారం వైసిపి నాయకులు ఏపికి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం పేరిట గడప గడపకు తిరుగుతూ నాలుగు సంవత్సరాల్లో సీఎం జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గుర్చి ప్రజలకు వివరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే సీఎం జగన్‌తోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలి శంకరప్ప, సచివాలయ మండల కన్వీనర్ కిరణ్, చంద్రశేఖర్, ఆలయ ధర్మకర్త వెంకటేశులు, ఈడిగ పవన్, మారుతి, ఒంటారెడ్డిపల్లి వెంకటేశులు, రాజు, క్రాంతీ, కొడిదెల ప్రసాద్, అబ్బాస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**కంబదూరు,నవంబర్ 11,ప్రభాతవార్త:**


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గ్రంథాలయం పరిధిలో 56వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సదర్బంగా విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలపై అవగాహన కల్పించారు. అనంతరం స్థానికి వైసిపి నాయకులు వారోత్సవాల పోస్టర్లను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నీలి శంకరప్ప, సచివాలయ మండల కన్వీనర్ గంగాధర, గూళ్యం సచివాలయం కన్వీనర్ రఘునాథరెడ్డి, ఈడిగ పవన్, సచివాలయ కన్వీనర్ కిరణ్, రిజ్వా, క్రాంతి, గ్రంథాలయ అదికారి సత్యం బాబు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకంపై రైతులు దృష్టి సారించాలి -ఎడి శ్రీనివాసరెడ్డి

**చిలమత్తూరు, నవంబర్ 11 ప్రభాతవార్త**


గొర్రెల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న ఎడి శ్రీనివాసరెడ్డి

గ్రామీణ ప్రాంతాల్లో వుండే రైతులు గొర్రెల పెంపకంపై దృష్టి సారిస్తే లాభాలు ఆర్జించవచ్చని కర్నూల్ జిల్లా ప్యాపిలిలో ఏపి గొర్రెల పెంపకం శిక్షణ ఇచ్చే ఎడి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన పరిగి, మడకశిర, మండలాల్లోని పలువురు రైతులతో కలిసి చిలమత్తూరు బిసి కాలనీకి చెందిన సోమశేఖర్ గొర్రెల ఫారంను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన పెంపకపు దారుడు సోము చేస్తున్న విధానాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం గొర్రెల పెంపకంపై రైతులకు కొన్ని సలహాలు సూచనలు ఇస్తూ ప్రభుత్వం గొర్రెల పెంపకపు రైతులకు ఏ విధమైన సబ్సిడీలు ఇస్తోందన్న విషయాలను రైతులకు తెలియచేశారు. అనంతరం రైతులు ఎడితో మాట్లాడుతూ గొర్రెల పెంపకంపై షెడ్డు ఏర్పాటుకు రైతులు రుణం కావాలని బ్యాంకర్ల వద్దకు వెళితే పంచాయతీ ఆమోదం వుండా అంటూ పలు నిబంధనలు పెడుతున్నారన్నారు. ఈ విషయంలో రైతులకు బ్యాంకర్లు రుణం మంజూరుకు సుగమమయ్యేలా ప్రభుత్వంతో అధికారులు చర్చలు జరిపి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ పురుషోత్తంరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సురేష్, పరిగి, మడకశిర మండలాల రైతులతో పాటు స్థానిక రైతులు ఆంజనేయులు, ముద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాలను తనిఖీ చేసిన ఎస్ఐ

**లేపాక్షి, నవంబర్ 11 ప్రభాతవార్త**


బాణసంచా దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎస్ఐ గోపి

మండల కేంద్రమైన లేపాక్షి నంది విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను ఎస్ఐ గోపి తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణానికి సంబంధించి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా బాణసంచా దుకాణంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను నిర్వాహకులకు వివరించారు. ఎలాంటి సమస్య తలెత్తకుండా నిర్వాహకులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. చిన్నపిల్లలను దుకాణాలకు తీసుకరావద్దని ప్రజలకు తెలిపారు. బాణసంచా దుకాణ సమీపంలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలనుకూడా సూచించారు. బాణసంచాను అధిక ధరలకు విక్రయించవద్దని నిర్వాహకులకు ఎస్ఐ తెలిపారు.

## విరాళం వితరణ...బండి క్రిష్టప్ప

**డి.హిరేహాళ్ నవంబరు 11 ప్రభాతవార్త**


విరాళం ఇస్తున్న దాత నాయకుల బండి క్రిష్టప్ప

మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపనకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప విరాళం వితరణ చేశారు. శనివారం ఆయన తన సతీమణి సరస్వతి, కుటుంబ సభ్యులు భారతి, హరీష్‌కుమార్, వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులతో కలిసి ఆ సేవా సమితి తరుపున మహర్షి విగ్రహ ప్రతిష్టాపనకు చేయూత నిచ్చారు. వివరాల్లోకి వెళ్తే కడప జిల్లా సింహాద్రి పురం మండలం హేమకుంట్ల గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన విషయమై రేనేటి శ్రీనివాసులు అధ్యక్షుల వారి స్వగృహంలో కలుసుకుని వివరించారు. అందుకు సమ్మతించిన ఆయన ఆ సేవా సమితి సభ్యులతో చర్చించి విరాళం కోసం వచ్చిన ఆ వాల్మీకి సోదరుడికి రూ.10100 లు విరాళం తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో విరాళం అందుకున్న రేనేటి మాట్లాడుతూ మీ సేవా సమితి తరుపున మేము ప్రతిష్టించే విగ్రహంకు విరాళం అందించనందుకు దన్యవాదములు తెలిపారు. సహాయం అందించే గుణం కొందరికే ఉంటుందని ఆ కొందరిలో మీరొక్కరని తాము అడిగిన తక్షణం కాదనకుండా మీరు కష్టపడి సంపాదించిన సొమ్ములో విరాళం అందించి దాతగా పేరుగాంచడం అభినంద నీయమని ఆయన కొనియాడారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాల వారు సహాయం ఆశించి మీ వద్దకు వస్తే లేదనకుండా వారు కోరిన విరాళం అందిస్తూ మీ ఔన్నత్యాన్ని చాటుకొంటున్నారని ఆయన కృతజ్ఞతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్.టి. సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, ఉపకోశాధికారి పైతోట రఘు, మీడియా సలహాదారులు బోయపాటి ప్రకాష్, సభ్యులు సత్తి, సిద్దలింగప్ప, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం జగనన్న మళ్ళీ అవసరం

**డి.హిరేహాళ్ నవంబరు 11 ప్రభాతవార్త**


ప్రజలకు ఏపీ సి.ఎం. అభివృద్ధి వివరిస్తున్న వైకాపా శ్రేణులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివద్ధి కోసం బడుగు, బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, వైద్యం రంగాలందు అభివృద్ధికై మరోసారి ఆంధ్రప్రదేశ్‌కు జగన్ అవసరం ఉందని వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి వైకాపా శ్రేణులతో కలసి ప్రజలకు వివరించారు. శనివారం ఆయన మండల కేంద్రమైన డి.హిరేహాళ్ లోని రెండవ సచివాలయం పరిధిలో రాయదుర్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్, పార్టీ శ్రేణులతో కలసి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం పురస్కరించుకుని పార్టీ జండా ఎగరవేసి ఇంటికి వెళ్ళి అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి.ఎ. జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన వైకాపా ప్రభుత్వం నాలుగున్నర సంవత్సరాల పాలనలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు, రైతులకు, కుల వృత్తుల వారికి సంక్షేమ పథకాలు అందించి వారు ఆర్థిక అభివృద్ధికి బాటలు వేశారనితెలిపారు. బడుగు, బలహీనవర్గాలవారికి ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు కల్పించని రాజకీయ ప్రాధాన్యత కల్పించి పెద్ద పీటవేసిన ఘనత చాటుకున్న మనసి.ఎం.అవసరం ఆంధ్రప్రదేశ్‌కు ఉందని కన్వీనర్ తెలిపారు.

**అట్టడుగు వర్గాల వారికి పెద్దపీట..మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్**

మరోసారి ముఖ్యమంత్రి అయితే అట్టడుగు సామాజిక వర్గాల వారు కూడా రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించే దమ్ము, ధైర్యం ఒక్క జగన్‌కే ఉందని అందుకే జగన్ మరోసారి కావాలి, రావాలి అని కోరుకొంటున్నట్లు రాయదుర్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి, ప్రతి పౌరుడికి కుల, మత, రాజకీయాల కతీతంగా చేకూరిన లబ్ది పలు సామాజిక వర్గాల కుటుంబాల వారు చెందిన అభివృద్ధి ప్రతి ఒక్కరు ఒక్క ఆలోచించి వై ఏపీ నీడ్స్ జగన్ అన్న అంశాన్ని ఆలోచించాలని ఆయన తెలిపారు. అన్ని వర్గాల వారికి అన్ని వేళల అండగా ఉంటు ప్రతి క్షణం వారి అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచించే మన సి.ఎం.ను మనమందరం మరోసారి ఈ ఆంధ్రప్రదేశ్‌కు సాదారంగా ఆహ్వానించేందుకు సిద్దం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, మండల ఉపాధ్యక్షులు బళ్ళారి లింగయ్య, సర్పంచిలు లక్ష్మి, మల్లికార్జున, శ్రీనివాసులురెడ్డి, పరమేశ్వరప్ప, ఉపసర్పంచి కరిడి మల్లికార్జున, విద్యా కమిటీ ఛైర్మెన్ తొండ వెంకటేశులు, యాదవ సంఘ: అధ్యక్షులు సురేష్‌యాదవ్, వైకాపా శ్రేణులు సింగాడి జగదీష్, మైనార్టీ నాయకుడు రహంతుల్ల, సింగాడి మంజునాథ్, నల్లబండ్ల వంద్రప్ప, నాగయ్య, ఎరిస్వామి, పులకుర్తి చంద్ర, ఖాశీంపీర, గుండ గంగాధర, ఇమ్రాన్‌ఖాన్, వలంటీర్లు పాల్గొన్నారు.

## లేపాక్షిలో ఏపికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం

**లేపాక్షి, నవంబర్ 11 ప్రభాతవార్త**


వైసిపి జెండా ఎగురవేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో ఏపికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని మండల వైకాపా కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో రెండవ రోజు కొనసాగింది. లేపాక్షి సచివాలయం-1 పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో లేపాక్షి బస్టాండ్ ఆవరణలో పార్టీ జెండాను వైకాపా నాయకులు ఆవిష్కరించారు. వాలంటీర్లు ఇంటింటా తిరుగుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ఎందుకు కావాలి అన్న కార్యక్రమంలో భాగంగా సర్వే కార్యక్రమం నిర్వహించారు. 2014లో ముఖ్యమంత్రిగా వున్న నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను ఎంత వరకు నెరవేర్చారో ప్రజలకు వాలంటీర్లు వివరించారు. అదేవిధంగా 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏ విధంగా అమలు చేశారో వివరించారు. ఈ ఇద్దరు ముఖ్యమంత్రులు రాష్ట్రంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన పథకాలను ప్రజలే బేరీజు వేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ విషయంపై వాలంటీర్లు ప్రజాభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా మా నమ్మకం నువ్వే జగన్ ప్రజాభిప్రాయాలను సేకరించి వారికి సీల్ వేయించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి అందించిన సేవలను ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి సర్పంచు ఆదినారాయణ, మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి, లీలావతి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి, మండల అగ్రి బోర్డు అడ్వైజర్ ఛైర్మన్ ప్రభాకర్‌గౌడ్, సర్పంచులు మంజునాథ్, వసుంధర, ఎంపిటిసిలు ఆదినారాయణ, జెకె ప్రభాకర, సచివాలయం కన్వీనర్లు నిషార్‌అహ్మద్, నరస, శ్రీరామ్‌రెడ్డి, అంజనప్ప, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, ఆనంద్, ఇర్ఫాన్, తదితర సచివాలయం సిబ్బంది నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.


ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

## ఈ నెల 15న బాలయ్య రాక



**హిందూపురం టౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త**

ఈ నెల 15వతేదీన సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురంకు రానున్నారు. రెండు రోజుల నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే బాలకృష్ణ నియోజకవర్గానికి వస్తున్నారు. 15, 16 తేదీల్లో నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొననున్నారు.

## గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

**హిందూపురం, నవంబర్ 11 ప్రభాతవార్త**


లబ్దిదారులకు గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్న దీపికా, తదితరులు

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద సిరి నరసింహ గ్యాస్ ఏజెన్సీకి మంజూరైన గ్యాస్ కనెక్షన్లను హిందూపురం నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త దీపికావేణు చేతుల మీదుగా వంద మంది లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ప్రవీణ్, నరసింహ, ప్రశాంత్‌గౌడ్, మున్సిపల్‌వైస్‌చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు శివ, ఆసిఫ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**హిందూపురం టౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త**


చెక్కు అందచేస్తున్న దీపికా వేణురెడ్డి

చిలమత్తూరు మండలం కొత్త సావంలపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డి గత ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్యులు తలకు ఆపరేషన్ చేశారు. దీంతో బాధితునికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 4 లక్షల రూపాయలు మంజూరైంది. ఈ మంజూరైన చెక్కును శనివారం హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికా వేణురెడ్డిలు బాధితుని కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తంరెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలంకు ప్రత్యేక బస్సు

**హిందూపురం టౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త**

కార్తీకమాసం పురస్కరించుకుని హిందూపురం డిపో నుండి ప్రతి ఆదివారం అరుణాచలం పుణ్యక్షేత్రానికి సూపర్ లగ్జరీ బస్సును నడుపుతున్నట్లు ఆర్టీసి డిపో మేనేజర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు హిందూపురం నుండి బయలుదేరి సోమవారం తెల్లవారుజామున అరుణాచలం చేరుకుంటుందని గిరి ప్రదక్షిణ అనంతరం తిరిగి అదే రోజు బయలుదేరి మంగళవారం హిందూపురం చేరుకుంటుందని తెలిపారు. రాను పోను బస్సు టికెట్ 1320 రూపాయలు వుంటుందన్నారు. అదేవిధంగా కోటిలింగా దర్శనార్థం ప్రతి ఆదివారం ఉదయం 5 గంటలకు ఎక్స్‌ప్రెస్ హిందూపురం డిపో నుండి బయలుదేరి కోటిలింగాలు సందర్శించుకుని తిరుగు ప్రయాణంలో చిక్‌బల్లాపూర్ వద్ద వున్న ఇషా ఫౌండేషన్ సందర్శించి రాత్రికి హిందూపురం చేరుకుటుందన్నారు. కోటిలింగాల దర్శనం కోసం టికెట్ ఒకరికి 600 రూపాయలు వుంటుందని ఆయన తెలిపారు.

## మా నమ్మకం నువ్వే జగన్

**గుమ్మఘట్ట, నవంబర్ 11 ప్రభాతవార్త**


మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

రాష్ట్రంలో కుల మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ మరెన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టారని మండల కన్వీనర్ లక్ష్మికాంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని 75 వీరాపురం పంచాయితీ, మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో ఉండే ప్రజలు నుంచి అనూహ్య స్పందన రావడం జరిగిందని, వైసీపీ నాయకులు అంటున్నారు. అనంతరం జడ్పిటిసి మహేష్ మాట్లాడుతూ.. మా నమ్మకం నువ్వే జగన్ అనే విధానాన్ని ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్‌ను అంటించి వారికీ అవగాహన కల్పించే విధంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. రాష్ట్రంలో సస్యశ్యామలంగా ఉండే పరిపాలన విధానంపై టీడీపీ ప్రభుత్వం లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఎవరూ ఎన్ని పన్నాగాలు చేసిన రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం విజయవంతంగా నిలుస్తుందన్నారు. అదే విధంగా పంచాయతీలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి వారి ఇంటికీ నా నమ్మకం నువ్వే జగనన్నే అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, జడ్పిటిసి మహేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు వన్నూరుస్వామి, రవి, రాజు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 8 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీ చేరిక

**చెన్నేకొత్తపల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలోని ఎనిమిది కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిపార్టీలో చేరాయి. శనివారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనేకార్యక్రమం మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో మాజీ మంత్రి పరిటాల సునీత, తమ కార్యకర్తతో నిర్వహించారు. ఈ సందర్భంగా, చెన్నేకొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన మ ఆడం ఓబిరెడ్డి, మాడం సరోజమ్మ, బన్యాల సూరి, బాన్యాలహరి, లత, మాడెం శ్రీనివాసరెడ్డి, వారి కుటుంబ సభ్యులు, స్థానిక మండల తేదేపానాయకుల ఆధ్వర్యంలో పరిటాల సునీత, సమక్షంలో వైకాపా నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. టిడిపిలో చేరిన వారికి పరిటాల సునీత పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



పార్టీలోకి చేరుతున్న వైకాపా నేతలు

## బెలుగుప్ప మండలం అభివృద్ధి ఎక్కడ..?

**- మండల తెలుగుదేశం పార్టీ నేతలు**

**బెలుగుప్ప, నవంబర్ 11 ప్రభాతవార్త**


విలేకర్లతో మాట్లాడుతున్న టిడిపి నేతలు

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ నేతలు, బెలుగుప్ప మండలంలో 2019 నుంచి 2023 సంవత్సరంలో అభివృద్ధి ఎక్కడ ఉందని పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ.. బెలుగుప్పలో ఈ నాలుగేళ్ల నుంచి కనీసం ఇంటికి సంబంధించిన స్థలాన్ని ఒక సెంటు కూడా కొనలేకున్నట్లు, ఎప్పుడో తెలుగు దేశం పార్టీ ఏర్పాటు చేసిన స్థలాలను మంజూరు చేసి, స్థలాలు ఇండ్లు ఇచ్చామని వైకాపా నాయకులు చెప్పుకుంటున్నారే తప్పా అభివృద్ధి శూన్యమని తెలిపారు. మండలంలో ఎక్కడా డ్రైనేజీ కానీ, సిసి రోడ్లు కానీ, మరుగుదొడ్లు కానీ ఎక్కడా కట్టిన పాపాన పోలేదని, అన్ని తెలుగుదేశ పార్టీలో ఏర్పాడినవేనని పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. మండల వైకాపా నాయకులు ఓటర్ల లిస్ట్‌లో తప్పుల తడకగా జాబితాలను చేసి తహశీల్దారు కార్యాలయానికి ఇస్తున్నారు. అందులో భాగంగా జగన్ ప్రభుత్వ హయాంలో విశ్వేశ్వర్‌రెడ్డి బెలుగుప్ప మండలానికి వస్తూ పోతున్నారే తప్పా ఏమిఅభివృద్ధి చేయలేదన్నారు. గడపగడపకు వైకాపా కార్యక్రమంలో చుట్టం చూపుగా కూడా రాకుండా వెళ్లిపోయాడు. ఇప్పటి వరకు సెంటు స్థలంకూడా ఇవ్వలేదని ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డిని అసంహించుకుంటున్నారన్నారు. ప్రణయ్‌రెడ్డి గ్రూపులను ఏర్పాటు చేస్తున్నారన్నారు. అక్రమ ఇసుక రవాణా, అక్రమ మద్యం లాంటివి విచ్చల విడిగా తయారైందనా న్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్సిడి లోన్లు ఒక్కరికి కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. మండలాన్ని అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నారన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా కొనసాగిన పయ్యావుల కేశవ్ ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ నాయకులు ప్రసాద్, మల్లికార్జున, తిప్పయ్య, రాధకృష్ణ, రాము, తిమ్మప్ప, రమేష్, త్రివేది, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అమరాపురం ద్వీచక్ర వాహనం చోరి

**అమరాపురం,నవంబర్ 11,ప్రభాతవార్త:**


సీసీ పుటేజ్ ద్వారా సేకరించిన ఫోటో

మండల కేంద్రమైన అమరాపురం నందు శనివారం ఉదయం జైన్ దేవాలయం సమీపంలో వదిలిన ద్వీచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తి దొంగలించుకొని వెళ్లినట్లు బాధితుడు రాజేష్ పేర్కొన్నాడు. అమరాపురం పట్టణానికి చెందిన ఎస్సీ కాలనీలో నివాసం ఉన్న రాజేష్‌కు చెందిన ద్విచక్ర వాహనం నెంబర్ ఏపి 39 క్యూ సి 3498 నంబర్‌గల ద్విచక్ర వాహనం దొంగలించబడిందని ఆయన పేర్కొన్నారు. దీనిపై బాధితులు పోలీసులకు కూడా సమాచారం అందించినట్లు తెలిపారు. ఈ వాహనం దొంగలించబడ్డ సమాచారాన్ని కూడా సమీపంలో ఉన్న షాపుల్లోని సిసి పుటేజ్ ఆధారంగా ఫోటోలు కూడా సేకరించారు. అమరాపురం నందు గతంలో కూడా ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు గురైనట్లు దీనిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోని దొంగతనాలు చేసే వ్యక్తులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## సువర్ణ ముఖి కట్ట మట్టిని ఎత్తేశారు..

**- పదును వర్షం వస్తే కట్టపాడవుతుంది**

**అగళి, నవంబర్ 11 ప్రభాతవార్త**


సువర్ణముఖి కట్ట మట్టిని తీసిన దృశ్యం

అగళి మండల చెరువులకు ఎగువ ప్రాంతం నుంచి నీరు వచ్చే సువర్ణముఖి కట్ట పక్కలో పెద్ద ఎత్తున మట్టిని తోడటం మూలంగా సువర్ణముఖి నది కట్టలు పూర్తిగా బలహీన పడ్డాయి. అగళి మండల చెరువులకు నీరు చేరే కర్ణాటక రాష్ట్రం తుమకూరు తాలూకా సిద్దర కొండ నుంచి అగళి మండలానికి నీరు వస్తుంది. సిద్దర కొండ గూబులగుట్ట, భీమనకుంట, బడవన హల్లి, హొసహల్లి, చంద్రగిరి, చిత్తఅగళి మీదుగా ఎగువ ప్రాంతంలోని నీరు అగళి మండలంలోని అగళితోపాటు ఇరిగేపల్లి, మధూడి, ఆలూడి చెరువులకు నీరు చేరుతుంది. సువర్ణముఖి కట్ట పక్కలో మట్టిని తోడటం మూలంగా సువర్ణముఖి కట్టలు పూర్తిగా బలహీన పడ్డాయని జడ్పిటిసి ఉమేష్, జిల్లా రైతు సంఘం మాజీ సర్పంచు కల్లప్ప ప్రత్యేక్షంగా అక్కడ పరిశీలించారు. జడ్పిటిసితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి రాజన్న, బసవరాజు, ఏటిఎం కరియన్న, వెంకటేష్, కరియన్న, సిగనాగప్ప, నాగేంద్ర తదితరులు తెలిపారు. కట్టపక్కలో మట్టిని తోడటం మూలంగా కట్టలు పూర్తిగా బలహీన పడ్డాయి. పదును వర్షానికి కట్ట తెగిపోతుందని, నీరు అగళిచెరువుకు చేరదని, అందుకే ఇరిగేషన్ అధికారులు సదరు ప్రాంతాన్ని పరిశీలించి ఆ కట్టలను బలపర్చాల్సిన అవసరం ఉందని మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరుతున్నారు.

## హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు సరుకుల కిట్లు పంపిణీ

**పావగడ, నవంబర్ 11 ప్రభాతవార్త**

పావగడ పట్టణ సమీపంలోని దిన్నె భావితాండ గ్రామంలోని పేదలకు దీపావళి పండుగను పురస్కరించుకుని సరుకుల కిట్టులను హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్ప్ సొసైటీ అధ్యక్షులు మానం శశికిరణ్ మాట్లాడుతూ.. దీపావళి పండుగను పేదల కూడా ఘనంగా జరుపుకొని సంతోషంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో సరుకుల కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో ఉన్నవారు లేనివారు అని తేడా లేకుండా పండుగను అందరూ జరుపుకొని సంతోషంగా ఉండాలన్నదే హెల్ప్ సొసైటీ ఉద్దేశం ఉన్నారు. హెల్ప్ సొసైటీకి గ్రామస్తులు కూడా సహకరించి సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## బాణాసంచా విక్రయదారులు నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**పుట్టపర్తిటౌన్, నవంబర్ 11, ప్రభాతవార్త**


సిఐ కొండారెడ్డి

పట్టణంలో బాణాసంచా విక్రయించే దుకాణదారులు తప్పనిసరిగా నియమనిబంధనలు పాటించాలని పుట్టపర్తి అర్బన్ సిఐ కొండారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాణాసంచా నిల్వచేసే కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగిఉండి, నియమ నిబంధనలు పాటించాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాల మధ్య కనీసదూరం ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, ప్రతీదుకాణం వద్ద అగ్నినిరోధక సిలిండర్లు, పొడిఇసుక, కావాల్సిన నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనుమతి పొందిన దుకాణదారులు అధికారులు సూచించిన సమయాల్లో మాత్రమే విక్రయాలు జరపాలని, దీపావళి రోజున సాయంత్రం 5 గంటల తరువాత ఎటువంటి విక్రయాలు జరపరాదని, చిన్నపిల్లలతో టపాసులు కాల్పించే సమయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

03ATP11_03ATP11.qxd 11-11-2023 PM 10:43 Page 1



# బాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు షూరిటీ

- నగరంలోని 44, 49, 58, 33, 26, 12, 5 డివిజన్‌లలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ



బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త**

రాష్ట్రంలో చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు షూరిటీ ఉంటుందని అర్బన్ టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. శనివారం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేవాల మేరకు నగరంలోని 44, 58, 49, 33, 26, 12, 5 డివిజన్లతోపాటు నారాయణపురం పంచాయితీలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపట్టబోయే పథకాల గురించి ప్రజలకు వివరించారు. షూరిటీ బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి స్వప్న, రాష్ట్ర క్రిస్టియన్ సంఘ అధ్యక్షులు స్వామిదాస్, తెలుగు యువత నాయకులు బంగి నాగ మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్క ఏడాదికి 15 వేల రూపాయలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్ల నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500, దీపం పేరుతో ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా మూడు దగ్యాస్ సిలిండర్‌లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 20 లక్షల మంది యువతకు ఉపాధి, నిరుద్యోగులకు యువ గళం నిధి నుంచి నెలకు 3వేలు నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా 20వేల ఆర్థిక సాయం, ఇంటింటికీ మంచి నీరు పథకం కింద ప్రతి ఇంటికీ రక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్, పేదలను సంపన్నులు చేయడానికి ప్రత్యేక పథక రూపకల్పన గురించి ప్రజలకు వివరించారు. దేవళ్ల మురళీ, చిరోళ్ల రామాంజినేయులు, వన్నూరు, వంకదారి వెంకటకృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, బాబావలి, విజయ్‌కుమార్, రఘునాయకల్, పవన్ కుమార్, ముబారక్, రమేష్‌బాబు, బొడ్డు గోల రామాంజినేయులు, పార్థసారథి, దివాకర్, దలవాయి రమాదేవి, కవిత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## త్రో బాల్ జట్టుకు మరుట్ల విద్యార్థులు





ఎంపికైన త్రోబాల్ జట్లు

**కూడేరు, నవంబర్ 11 ప్రభాతవార్త**

స్కూల్ గేమ్స్ సెలక్షన్‌లో భాగంగా గురువారం శుక్రవారం త్రో బాల్ ఆటోలో అండర్-17, అండర్-14 జిల్లా జట్టుకు బాలురు బాలికల విభాగంలో ఎంపికలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన పోటీలలో మరుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. అండర్-17 విభాగంలో సాయిరాంరెడ్డి, సుచిత్ర, అండర్-14 విభాగంలో రమాకాంత్ జ్ఞాన దీప్తి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉ పాధ్యాయురాలు రుక్మిణి ప్రధానోపాధ్యాయులు లాల్ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు అభినందించారు. పైన పేర్కొన్న విద్యార్థులు నంద్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పో టీలలో పాల్గొంటారు. ప్రస్తుతం మీ విద్యార్థులు ఉరవకొండ నియోజకవర్గం జట్టుకు ప్రాతినిధ్యం వహజంచారు. అండర్-17 విభాగంలో ఉరవకొండ నియోజకవర్గం జట్టు విజేతగా గెలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గర్వకారణం అన్నారు.

## కుష్టి వ్యాధి నివారణ సర్వే



కుష్టి వ్యాధి నివారణ సర్వేను నిర్వహిస్తున్న దృశ్యం

**కూడేరు, నవంబర్ 11 ప్రభాతవార్త**

కూడేరు మండల గొటుకూరు సమీపంలోని లెప్రసీ సెంటర్‌లో కుష్టి వ్యాధి నివారణ సాధారణ సర్వేను శనివారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ అధ్యక్షతన సిహెచ్ఓ చంద్రకళ ఆధ్వర్యంలో జగనరల్ ఈసర్వేను నిర్వహించారు. ఈ జనరల్ సర్వేలో హెల్త్ సూపర్‌వైజర్ రవీంద్ర మాట్లాడుతూ.. ఈ లెప్రసీ కుష్టి వ్యాధి అనే బ్యాక్టీరియా శరీరంలో ప్రవేశించినప్పుడు రోగనిరోధక శక్తి తక్కువ ఉండడం వల్ల వ్యాప్తి చెందడానికి అవకాశం ఉంటుందని ఈ లెప్రసీ కుష్టి వ్యాధిని ప్రాథమిక స్థాయిలో గుర్తించినప్పటి ను ంచి శరీరక పోషకాలతోపాటు మ ంచి పౌష్టికాహారం తీసుకోని మొదటి దశలోనే మందులు వాడడం వల్ల ఈ వ్యాధిని నివారించవచ్చునని ఆయన తెలియజేశారు. అలాగే సిహెచ్ఓ చంద్రకళ లెప్రసీ సెంటర్‌లో జనరల్ సర్వేలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం సిహెచ్ఓ చంద్రకళ మాట్లాడుతూ.. లెప్రసీ కుష్టి వ్యాధి స్థితిని బట్టి ఈ వ్యాధి యొక్క స్టేజ్‌ను గురించి వైద్యం చేయించుకుంటే లెప్రసీ వ్యాధిని నివారించవచ్చని ఆమె లెప్రసీ సెంటర్‌లో ఉన్నవారికి కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ రవి, సి.హెచ్.ఓ.చంద్రకళ, ఏఎన్ఎం ఎస్ఎస్ భాను, ఆశ పెద్దక్క, రామాంజి, నమ్ము, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అపుస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఎమ్మెల్యేలకు వినతి

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త**



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎపియుఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ రోజు ఉపాధ్యాయ సమస్యలపై 175 మంది ఎమ్మెల్యేలకు వినతి పత్రం ఇవ్వాలని ఆదేశం చడం జరిగింది. అనంతపురం జిల్లాలో ఉన్న శింగనమల నియోజకవర్గం సంబంధించిన, ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డికి, అనంతపురం శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డికి, ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్‌కి వినతి పత్రం ఇచ్చి సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వంకు ఉపాధ్యాయ సమస్యలు మీ ద్వారా ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, దాసరి వరదరాజులు, రమేష్ తదితరులు శాసనసభ్యులకు సమస్యలు వివరిస్తూ వినతిపత్రాలు అందజేశారు.

## గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త**

కలెక్టర్ కార్యాలయం రెవెన్యూ భవనంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ చేతుల మీదుగా జిల్లా గ్రంథాలయ సంస్థ-అనంతపురం అధ్యక్ష, కార్యదర్శిల అధ్యక్షతన జరుగు జాతీయ గ్రంథాలయ వారోత్సవాల (14/11/2023 నుంచి 20/11/2023 వరకు) పోస్టర్‌ను అధ్యక్షులు ఎల్ఎం. ఉమా మోహన్‌రెడ్డి విడుదల చేయించడమైంది. ఈ కార్యక్రమంలో నగర పురపాలక సంస్థ మేయర్ శ్రీవాసీం సలీమ్ డిప్యూటీ మేయర్ కొగటం విజయబాస్కర్, వాంతి సాహిత్య, ఉపగ్రంథాలయ అధికారి వి.సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి



చిత్రపటానికి నివాలులర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం క్లాక్‌టవర్, నవంబర్ 11, ప్రభాతవార్త**

స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టి వెల్ఫేర్ డే పురస్కరించుకొని భారత దేశం మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రివర్యులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 136వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి,కాంగ్రెస్ సార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగ నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మైనార్టీ సెల్ చైర్మన్ దాదా గాంధీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించారు.చిన్న నాటి నుండి అరబిక్,పర్షియల్,టర్కిష్,ఉర్దూ భాషలలో మంచి పాండిత్యం సాధించారు. 1904లో జరిగిన అఖిలభారత విద్యా సదస్సులో పాల్గొనడంతో ప్రజాజీవితంలో ప్రవేశించారు.1920లో మహాత్మగాందీని కలసి అహింస మార్గం చేపట్టారు. 1923లో జాతీయ కాంగ్రెస్ సమావేశాలకు 35 సంవత్సరాల వయస్సులో అధ్యక్షత వహించారు.స్వతంత్ర భారతదేశంలో తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు వహించారు.హిందూ,ముస్లిం ఐక్యతను ప్రగాఢంగా వాన్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎండి ఇమామ్,రాష్ట్ర నాయకులు కడియాల ఫక్రుద్దీన్,నగర మైనార్టీ అధ్యక్షులు హనిగి శర్మాస్ వలి,ఎస్సీ సెల్ నాయకులు సాకే ప్రకాష్ తదితర నాయకులు,కార్యకర్తలు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యా సంస్కరణ మూలకర్త అబుల్ కలాం ఆజాద్

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి



అబుల్ కలాం ఆజాద్ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త**

విద్యా సంస్కరణల మూలకర్త, తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శనివారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగాజైన మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. తొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో సమూల మార్పులు తీసుకువచ్చారని ఆ సంస్కరణలే నేడు కూడా అమలవుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎసీ ్ర షేక్షావలి, దేవళ్ల మురళీ, జేయం బాషా, రఫీక్ అహ్మద్, ఎస్ఎం బాషా, పోతుల లక్ష్మి, నరసింహులు, సుధాకర్ యాదవ్, గోపాల్ గౌడ్, ముత్యాలు, పరందామ, సాధిక్, ఇక్రమాన్, కలందర్, మాజీ కోఆప్షన్ మెంబర్ షరీనా, బాబా హుస్సేన్, అలీ దాదా తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ హజారే ట్రోఫీ టీమ్‌కు బ్యాటింగ్ కోచ్ ప్రసాద్‌రెడ్డి, శిక్షకుడు బొమ్మన్నలు ఎంపిక

**అనంతపురం క్లాక్‌టవర్,నవంబర్ 11,ప్రభాతవార్త**



ఎల్.ఎన్.ప్రసాద్‌రెడ్డి, బొమ్మన్న

అనంతపురం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ సీనియర్ ఏసిఏ విజయ్ హజారే ట్రోఫీ పురుషుల జట్టు బ్యాటింగ్ కోచ్ ఎల్ఎన్ ప్రసాద్ రెడ్డి,శిక్షకుడు బొమ్మన్నలు నియమితులయ్యారు. ఏసిఏ జట్టు జాబితాను ప్రకటించింది. ఏసిఏ జట్టు నవంబర్ 12 నుండి 21 వరకు వైజాగ్‌లో ఏసిఏ క్యాంప్‌లో పాల్గొంటుంది. టోర్నమెంట్ నవంబర్ 24 నుండి రాంచీలో ఉంటుంది,కదిరి మండలం ముత్యాలచెరువుకు చెందిన ఎల్ఎన్ ప్రసాద్ రెడ్డి తన బిసిసిఐ లెవల్ 1 కోచింగ్ కోర్సును ముగించాడు.ఆంధ్ర రంజీ ట్రోఫీ ప్లేయర్‌గా 6 సెంచరీలతో 3050 పరుగులు చేసిన బ్యాటింగ్‌లో అత్యుత్తమ రికార్డుకు ఎంపికయ్యాడు.ఏసిఏ ద్వారా ఆంధ్రా జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా,గతంలో ఆయన జూనియర్స్ కోసం ఎంపిక కమిటీ చైర్మన్,రంజీ ట్రోఫీ టీమ్ మెంటార్,మేనేజర్,ఈ సీజన్‌లో సీనియర్ జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా పదోన్నతి పొందారు.ఆంధ్రాజట్టుకు బొమ్మన్న ట్రైనర్‌గా నియమితులయ్యారు. బొమ్మన్న తన ఏఎస్‌సిఏ స్థాయి 2 కోచ్‌ల కోర్సును పూర్తి చేశాడు.ఎల్ఎన్ ప్రసాద్ రెడ్డికి,బొమ్మన్నలకు ఆంధ్రా టీమ్ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు

## అబ్దుల్‌కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

- జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్



ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ అన్బురాజన్

**అనంతపురం, నవంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి**

భారతదేశానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు మరువలేనివని జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ కొనియాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకుని జిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడుగా, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన అనేక సేవలు అందించారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో అ దనపు ఎస్పీలు విజయభాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, ఎ.హనుమంతు, ఏ.ఆర్. డీఎస్పీ మునిరాజు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటటీ సభ్యులు త్రిలోకనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## దిశ పోలీసుస్టేషన్ మహిళా ఎస్ఐగా స్వర్ణతేజ

**అనంతపురం, నవంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి**



అనంతపురం దిశ మహిళా పోలీసుస్టేషన్ రెండో అదనపు మహిళా ఎస్ఐగా శనివారం స్వర్ణతేజ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు అనంతపురం ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. నెలన్నర క్రితం మహిళా ఎస్ఐగా ఆశాబేగం నియమితులవ్వగా, ఇప్పుడు అదనంగా రెండో మహిళా ఎస్ఐగా స్వర్ణతేజకు పోస్టింగ్ ఇచ్చారు. ఆమె గతంలో చిత్తూరు జిల్లా పెద్దపంజాని పిఎస్‌లో పని చేశారు. పలు సమస్యలతో స్టేషన్‌కు వచ్చే మహిళల సమస్యలను తెలుసుకుని, వారికి చట్టపరంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డీఎస్పీ అంథోనప్ప, సిఐ గోవిందులు సూచించారు.

## ఇద్దరిపై పీడీ యాక్టు ప్రయోగం

**అనంతపురం, నవంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లాలో తరుచూ నేరాలకు అలవాటు పడటం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఇద్దరిపై పిడి యాక్టు ప్రయోగించారు. వీరిని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. నేర ప్రవృత్తి తరుచూ కొనసాగిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే చట్టం చూస్తూ ఊరుకోదన్నారు. గట్టిగా పని చేస్తుందన్నారు. జిల్లా కలెక్టరు గౌతమి ఆదేశాల మేరకు ఎస్పీ అన్బురాజన్ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, గుంతకల్లు డీఎస్పీ నరసింగప్పల ఆధ్వర్యంలో కరుడుగట్టిన నేర చరిత్ర కలిగిన ఇద్దరు నిందితులపై పిడి యాక్టు ప్రయోగించారు. గుంతకల్లుకు చెందిన సుధాకర్‌పై 22 కేసులు ఉన్నాయి. అతని నుంచి రేషన్ బియ్యాన్ని భారీగా స్వాధీనం చేసుకున్నారు. కర్నాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం చేకూరుస్తున్నారు. అతనిపై పిడియాక్టు కింద కేసు నవమోదు చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించారు. గుత్తి మండలం ఉబిచెర్ల గ్రామానికి చెందిన ఆంజినేయులుపై కూడా కేసు నవమోదు చేశారు. అతని నుంచి 31 టీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. అతను చట్ట వ్యతిరేక కార్యకలాపాల వల్ల ప్రజారోగ్యం, చట్ట వ్యతిరేక కార్యకలాపాల వల్ల శాంతిభద్రతలకు ముప్పు వాటిల్లుతోంది. దీంతో అతనిపై పిడి యాక్టు కింద కేసు నవమోదు చేసి కడప జైలుకు తరలించారు.

## బాణా సంచా దుకాణాల తనిఖీ

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త**



తనిఖీలు నిర్వహిస్తున్న లీగల్ మెట్రాలజీ అధికారులు

పట్టణంలో దీపావళి పండుగ సందర్భంగా శనివారం లీగల్ మెట్రాలజీ అధికారులు బాణా సంచా దుకాణాలపై తనిఖీలు నిర్వహించారు. బాణా సంచా ప్యాకేజీ వస్తువులపై తయారీ దారుని పూర్తి చిరునామా, తయారైన నెల, సంవత్సరం, ఎంఆర్‌పి, వినియోగదారుడు ఫిర్యాదు చేయుటకు ఉండవలసిన పేరు, చిరునామా, ఫోన్ నెంబర్, ఈమెయిల్ ఐడి తదితర చట్టపరమైన వివరాలు ముద్రించకపోవడం మొత్తం 11 కేసులు నమోదు చేసి 5 కేసులకుగాను రూ.15వేలు జరిమానా విధజంచడం జరిగిందని ఇన్స్‌పెక్టర్ ఎం.మహ్మద్ గౌస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పి.విశ్వనాథం పాల్గొన్నారు.

## చంద్రమోహన్ ఆత్మశాంతికై కొవ్వొత్తుల ర్యాలీ

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 11 ప్రభాతవార్త**

పరిపూర్ణ నటుడు చంద్రమోహన్ శనివారం ఉదయం హైదరాబాద్‌లో మరణించడంపై పద్మశ్రీ ఘంటశాల సంగీత కళాభారతి వారు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. 1966లో రంగుల రాట్నం చిత్రంతో సినీ పరిశ్రమకు పరిచయమై హీరోగా, విలన్‌గా, నటుడిగా సినీ ప్రయాణం కొనసాగించారన్నారు. శ్రీదేవి, జయసుధ, జయప్రద, విజయశాంతిలకు మొదటి మీరోగా నటించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆది నారాయణ, వివిఎంపి నాయుడు, శేషాద్రి, కె.శ్రీనివాసులు, పాల్గొన్నారు.



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపుదాం

- నియోజకవర్గం ఇన్‌చార్జి బండారు శ్రావణీశ్రీ



భవిష్యత్‌గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న బండారు శ్రావణీశ్రీ

**బుక్కరాయసముద్రం నవంబర్ 11 ప్రబాతవార్త**

ప్రజల సమస్యలు ఏ మాత్రం పట్టించుకోని వైసీపీ ప్రభుత్వాన్ని శాశ్వతంగా ఇంటికి పంపుదామని నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి బండారు శ్రావణీశ్రీ అన్నారు. శనివారం మండల పరిదిలోని గోవిందపల్లి పంచాయితీ పరిదిలోని బిజెపి కాలనిలో బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగ టీడీపీ మ్యానిఫెస్టో కరపత్రలను ఇంటింటికి వెళ్ళి అందజేశారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతూ 2024 లో జరుగు ఎన్నికల్లో చంద్రబాబును రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి చేసుకోవడానికి సంసిద్దులవుతున్నారని ప్రజాధనంతో పార్టీ కార్యక్రమం నడపడం తెదేపా ముక్తకంతంతో కండిస్తున్నామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మళ్ళీ ఎందుకు రాష్టానికి, రాష్ట్రాన్ని నాశనం చేసినందుకా, అమరావతిని ఆపివేసినందుకా, పోలవరాన్ని నిలిపివేసినందుకా, రాయలసీమ ఎడారిఅవుతున్నందుకా,ప్రత్యేక హోదా ఊసెత్తనందుకా ఎందుకు కావాలి జగన్ అని ఎద్దేవా చేశారు.అనంతరం టిడిపి అదికారం చేపట్టిన తరువాత అమ్మకు వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.15000,18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు రూ.1500 రైతుకు ప్రతి సంవత్సరం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం,మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం,ప్రతి ఇంటికి సంవత్సరానికి దీపం పథకం కింద 3 గ్యాసు సిలిండర్లు, యువ గళం ద్వారా 20లక్షల మంది యువతకు ఉపాది,నిరుద్యోగులకు యువగళం నిధికింద నెలకు 3000 నిరుద్యోగభృతి,ప్రతి ఇంటికి తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పసుపుల హనుమంతురెడ్డి,మాజి మండల కన్వీనర్ ఆదినారాయణ, రవీంద్ర, ఓబులపతి, జింకాశివా, రామచంద్ర, పోలప్ప, ఆదిశేషయ్య, వడ్డె రామాంజి, బాబాఫకృద్దీన్, వడియంపేట శీనా, పెద్దప్ప, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

## రుద్రంపేటలో దోమల నివారణకు చర్యలు

- రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, కార్యదర్శి హిదయతుల్లా

**అనంతపురం రూరల్,నవంబర్11ప్రభాతవార్త:**



రుద్రంపేట గ్రామంలో పాగింగ్ పర్యవేక్షిస్తున్న సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

రుద్రంపేట గ్రామ పంచాయితీలో దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,కార్యదర్శి హిదయతుల్లా తెలిపారు. అనంత రూరల్ మండలంలోని రుద్రంపేట పంచాయితీలో శనివారం దోమల నివారణ కోసం పాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ మాట్లాడుతూ రుద్రంపేట పంచాయితీలో నివాసించే ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి రోగాల బారిన పడకుండా వారి ఆరోగ్య రక్షనే తమ బాధ్యత అనే సంకల్పంతో గ్రామ ప్రజలకు దోమలు కుట్టకుండా దోమల నివారణ కోసం గ్రామ మొత్తం పాగింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా గ్రామ ప్రజలు ఆరోగ్యశాఖ అధికారుల సూచనలు, సలహాలను పాటించి ఆరోగ్యాలలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారిత వీర్యం ద్వారా దూడ జననం

- ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పి. పద్మనాభం

**శింగనమల, నవంబర్ 11 ప్రభాతవార్త**



పేయ దూడతో లబ్ధిదారులు



డాక్టర్ పద్మనాభం

లింగ నిర్ధారిత వీర్యం ద్వారా మండల కేంద్రంలో నివాసం ఉన్న పార్వతమ్మ గేదెకు పేయదూడ జననం అయినట్లు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జి. పద్మనాభం తెలిపారు. శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, పార్వతమ్మ గేదెకు 10 నెలల క్రితం లింగనిర్ధారిత వీర్యం చేయడం జరిగిందని, తద్వారా దానికి పేయదూడ జన్మించిందన్నారు. పశువుల్లో లింగ నిర్ధారణ వీర్యం ద్వారా దాదాపు 90 శాతం పేయ దూడలు మాత్రమే పుడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని పాడి రైతుల లబ్ధి కోసం ప్రత్యేకంగా సబ్సిడితో నిర్వహిస్తోందన్నారు. 1350 రూపాయలు గల ఈ వీర్యాన్ని, కేవలం 500 రూపాయలకు సబ్సిడితో అందిస్తోందన్నారు. ఒకవేళ ఈ వీర్యం ద్వారా చూడి నిలవక పోతే, 500 రూపాయలను రైతుకు వెనక్కి ఇస్తుందన్నారు. ఒక వేళ ఈ వీర్యం ద్వారా మగ దూడ జన్మిస్తే 250 వెనక్కి ఇస్తుందన్నారు. ఈ వీర్యం ద్వారా అధిక పాల సామర్థ్యం సగటున 10 నెలల పాల దిగుబడి, 3వేల న ఉంచి 7వేల లీటర్ల కలిగినటువంటి పేయ దూడలు పుట్టే అవకాశం ఉందన్నారు. ఈ వీర్యాం ద్వారా మగ దూడల పుట్టుక చాలా తక్కువగా ఉండటం వల్ల పాడి రైతులు రాబోయే రో జుల్లో ఈ వీర్యంను అధికంగా వినియోగించుకునే అవకాశం ఉంది. ఎందుకంటే పాడి రైతులకు పేయ దూడల వల్లే అధిక లాభం ఉంటుంది. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు ఉ పయోగించుకోవాలని ఆయన సూచించారు.

# పోలీస్‌మార్క్‌తో సత్తా చాటుతున్న డిఎస్పి





- తాడిపత్రి సబ్‌డివిజన్‌లో విధులు కత్తిమీదసామే
- తాడిపత్రిలో పనిచేసేందుకు పోలీసు అధికారుల అనాసక్తి
- క్లిష్ట సమయంలో బాధ్యతలు చేపట్టిన డిఎస్పి గంగయ్య

**తాడిపత్రిఅర్బన్, నవంబర్ 11 ప్రభాతవార్త**

పోలీసు మార్క్‌తో తాడిపత్రి డిఎస్పి గంగయ్య తన సత్తా చాటుతున్నారు. తాడిపత్రి పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఎన్నో ఫ్యాక్షన్ గ్రామాలు వున్నాయి. రాయలసీమలో తాడిపత్రి ప్రాంతానికి ప్రత్యేక స్థానం వుందంటే అతిశయోక్తికాదు. తాడిపత్రి సబ్‌డివిజన్‌లో విధులు నిర్వహించాలంటే పోలీసులకు కత్తిమీదసామే. ఎందుకంటే తాడిపత్రి ప్రాంతంలో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనన్నది అందరికి తెలిసిన విషయమే. అప్పుడప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉలిక్కిపడే సంఘటనలు తాడిపత్రి ప్రాంతంలో చోటు చేసుకుంటూ ప్రత్యేకతను చాటుకుంటోంది. ఇక్కడ అనాదిగా గమనిస్తే ఫ్యాక్షన్ హత్యలు, గొడవలు, ఆస్తుల దహనం వంటివాటికి తాడిపత్రి ప్రాచుర్యం పొందింది. అయితే అంతకు రెట్టింపులో తాడిపత్రి పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందింది. అయితే గతం నుండి ఇక్కడి రాజకీయ నాయకులు తమ అధికారాన్ని చేతిలో పెట్టుకుని తాడిపత్రిని శాశిస్తూ పేరు పొందేలా చరిత్రలో నిలిచిపోయేందుకు ఆడుతున్న రాజకీయ క్రీనీడల ఫలితంగా తాడిపత్రి ప్రాంతంలో పోలీసులు విధులు నిర్వహించడమంటే కత్తిమీదసామే. అంతేకాకుండా ముఖ్యంగా నేరాలను అరికట్టడమే కాకుండా రాజకీయ నాయకుల కొమ్ము కాస్తే తప్ప మనుగడ సాగించుకోలేని పరిస్థితి ఒకవైపు అయితే మరోవైపు వారి వృత్తికి న్యాయం చేయలేని పరిస్థితి తాడిపత్రి ప్రాంతంలో ఇప్పటికే నెలకొని వుంది. ఇలాంటి తరుణంలో డిఎస్పిగా బాధ్యతలు చేపట్టిన గంగయ్య పోలీసుమార్క్‌తో తన సత్తా చాటుతూ విధులు నిర్వహిస్తున్నారు. తాడిపత్రి సబ్ డివిజన్ వ్యాప్తంగా నేరాలు అరికట్టడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలైన పేకాట, మట్కా, గుట్కా, జూదం, మద్యం విక్రయాలతో పాటు అక్రమ ఇసుక రవాణా, రేషన్ బియ్యం అక్రమ తరలింపు, తదితర వాటి నివారణకు ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తూ తనదైన ముద్ర వేసుకున్నారు. అంతేకాకుండా పోలీసులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. రాత్రి సమయాల్లో పోలీసు గస్తీ ఏర్పాటు చేస్తూ దొంగతనాల నివారణకు చర్యలు చేపట్టారు. ప్రజలకు అందుబాటులో వుంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ తనదైనశైలిలో ముందుకు సాగుతున్నారు డిఎస్పి గంగయ్య.

04ATP13_04ATP13.qxd 11-11-2023 PM 11:30 Page 1



# కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతి

**శింగనమల, నవంబర్ 11 ప్రభాతవార్త**

కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పాలన అందించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సఫలీకృతులయ్యారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. ఆమె శనివారం నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం పెనకచర్ల, పి.కొత్తపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యర్కమం నిర్వహించారు. ఈ సంరధ్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రనభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని ఆయా కుటుంబాలకు బుక్‌లెట్ ద్వారా వ ఇవరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం కేవలం వారి వర్గానికే సంక్షేమ ప థకాలను అందించడానికి పని చేసిందని తెలిపారు. వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలన్నానరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ నరేందర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు మండల నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

# పత్రికా విలేకరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన బండారు శ్రావణిశ్రీ



పత్రికా విలేకర్లతో బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, నవంబర్ 11 ప్రభాతవార్త**

నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ శనివారం జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల పాత్రికేయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు, పాత్రికేయులందరికీ ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి వెలుగులతో అందరి జీవితాల్లో వెలుగులు రావాలని, చీకట్లను పారద్రోలి ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులతో వెదజల్లాలని ఆమె ఆకాంక్షించారు. ప్రతి ఏడాది జరిపే దీపావళి పర్వదినాన ఆనవాయితీ కాల్చే బాణా సంచాలు సరైన జాగ్రత్తలతో కాల్చాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఈ దీపావళి జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు బండారు లీలావతి, జి.సి.బాబు, నియోజకవర్గ పరిధిలోని విలేకర్లు పాల్గొన్నారు.

# కోడి కూత కూయగానే తెరుచుకుంటున్న బార్లు




మొదటిపేజి తరువాయి...

**నిబంధన లా.. ఐతే మాకేం.. :** బార్ల నిర్వహకులు ప్రభుత్వ నిబంధనలను ఏ మాత్రం పట్టించు కోవడం లేదు. ఉదయం 6 గంటలకే ఓపెన్ చేస్తున్నారు. ఇక రాత్రంతా మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. బార్లలో విచ్చల విడిగా అదనంగా వసూలు చేస్తున్నారు. చెప్పిందే రేటుగా చలామని అవుతోంది. ఇదేమని ఎవరైనా అడిగితే ఇష్టం ఉంటే తీసుకోండి.. లేకుంటే వెల్లండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. అధికారుల సహకారంతో బార్లు నిర్వహకులు, సగటు మద్యం సేవిస్తున్న వారిని నిట్టనిలువునా దోచుకుంటున్నారు. నిబంధనలు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. బారులో కనీస సదుపాయాలు ఏర్పాటు చేయలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**బార్ నిర్వహకుల ఇష్టా రాజ్యం :** ప్రభుత్వ నిబంధనలను ఏ మాత్రం పట్టించుకోకుండా బార్ నిర్వహకులు ఇష్టారాజ్యంగా నిర్వహిస్తూ మద్యం అమ్మకాలు చేపడుతున్నారు. సమయపాలన పాటించకుండా మద్యం విక్రయాలు కొనసాగిస్తుండటంతో మందుబాబులు పుష్టిగా మద్యం సేవిస్తూ ప్రధాన దారుల్లో హంగామా సృష్టిస్తుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ సమీపంలోనే రెండు బార్లు ఉన్నాయి. ఆ దారి గుండా ప్రయాణికులు, ప్రజలు రాకపోకలు చేస్తుంటారు. పాఠశాల, కాలేజ్, ఆసుపత్రికి వెళ్లాలంటే తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఉదయమే బార్ల వద్ద మందుబాబులు అతిగా మద్యం సేవించి ఊగుతూ హంగామా చేస్తుంటారు. ఆ దారి గుండా విద్యార్థులు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియక అర చేతిలో ప్రాణాలను అడ్డం పెట్టుకుని పాఠశాల, కళాశాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. అనంతపురం జాతీయ రహదారి పక్కనే మరో బారును ఏర్పాటు చేసి నిబంధనలను తుంగలోకి తొక్కుతూ మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారు. నిత్యం జన సంచారం ఉండే ప్రాంతంలో బారు ఏర్పాటు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెల్లవారు జామునే బారులు ఓపెన్ చేసి విక్రయాలు చేస్తుంటారు. షాపు ముందు గ్రిల్ అడ్డంగా ఏర్పాటు చేసినట్లు నటిస్తూ మద్యం విక్రయాలు మాత్రం జోరుగా కొనసాగిస్తున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి దారుణంగా ఉంది. అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు చేస్తుండటంతో జాతీయ రహదారి పక్కనే నిలబడి మందుబాబులు మద్యం సేవిస్తూ హంగామా చేస్తుండటంతో వారి ఆగడాలను బరించలేక చుట్టుపక్కల నివాసం ఉంటున్న ప్రజలు ఏ సమయంలో ఏం జరుగుతుందో అన్న ఆందోళనకు గురవుతూ బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు.

**రాత్రి వేళల్లో అధిక ధరలు :** ప్రభుత్వం మద్యం షాపులు మూసి వేసిన తర్వాత రాత్రి వేళల్లో మందు బాబులు బార్లకు వెళితే.. యజమానులు డిమాండ్‌ను బట్టి మద్యంసీసాలపై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అర్ధరాత్రి వరకు మద్యం అందుబాటులో ఉండటంతో కొంత మంది మందుబాబులు అధిక ధరలు చెల్లిస్తూ కొనుగోలు చేస్తున్నారు. బార్ల వెనుకవైపున అర్థరాత్రి వేళల్లో విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు.

**మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు :** నిబంధనలు పాటించని బార్ నిర్వహకులపై చర్యలు చేపట్టాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న విమర్శలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి. బార్ నిర్వహకులు వ్యవహరిస్తున్న తీరుపట్ల పూర్తి సమాచారం అధికారుల వద్ద ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారు. వారి నుంచి మామూళ్లు తీసుకోవడంతోనే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే బార్ నిర్వహకులు పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ప్రజా సంఘాలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

**పత్రికల్లో కథనాలు ప్రచురితమైతే.. అధికారులకు పండగే.. :**

బార్ నిర్వహకుల నిట్ట నిలువ దోపిడి, పాటించని నిబంధనలు తదితర విషయాలపై పత్రికల్లో కథనం ప్రచురితమైతే.. సంబంధిత అధికారులకు పండుగే. కథనం ఆధారంగా బారు షాపులను మూకుమ్మడిగా తనిఖీలు చేసి మమ అనిపిస్తున్నారు. దీతో నిర్వహకుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి.



**తనిఖీ చేసేవారు కరువయ్యారు : సిపిఎం పట్టణ కార్యదర్శి జిఎల్ నరసింహులు :**

బార్ షాపుల నిర్వహకులు సమయపాలన పాటించకుండా ఇష్టాను సారంగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు తనికీ చేయడంలో విఫలం అయ్యారని సిపిఎం పట్టణ కార్యదర్శి జిఎల్ నరసింహులు తెలిపారు. ఉదయమే షాపులు తెరుచుకోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలు చేస్తామని హెచ్చరించారు.

**రెండు కుర్చీలు బీరువాలు ఇచ్చారు.. తనిఖీ చేయడానికి సమయం లేదు.. అధిక ధరలపై సమాధానం దాటవేసిన జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్:**

నిబంధనలను పాటించని బార్ నిర్వహకులపై ఎక్సైజ్ శాఖ జిల్లా సూపరింటెండెంట్‌ను వివరణ కోరగా రెండు కుర్చీలు, బీరువాలు, ఒక చిన్న గదిని ఇచ్చారని, జిల్లాకు కొత్తగా వచ్చానని, వాహన సదుపాయం లేదని, తనిఖీ చేయడానికి సమయం కూడా లేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. అధిక ధరల విషయంపై సమాధానం చెప్పలేక దాట వేశారు.

# ఎమ్మెల్యే అనంత ఇంటిలో మంత్రికి తేనేటి విందు



ఎమ్మెల్యే ఇంటిలో మంత్రి తేనేటి విందుకు హాజరైన దృశ్యాలు



**అనంతపురం, నవంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన తేనేటి విందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి, వీరాంజినేయులు, మహాలక్ష్మి శ్రీనివాసులు, మీసాల రంగన్న, గిరిజమ్మ, అశ్వర్థనాయక్, అనంత సుబ్బారెడ్డి తదితరులు హాజరయ్యారు.

# టీడీపీ సీనియర్ నాయకుడి మృతి

## - నివాళులు అర్పించిన మాజీ మంత్రి పరిటాల సునీత



మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత



మృతి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఆదినారాయణ

**రామగిరి, నవంబర్ 11 ప్రభాతవార్త**

మండలంలోని పెనుబోలు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కురుబ ఆదినారాయణ (65) శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత గ్రామానికి వె ళ్లి ఆయన మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీలో చురుకుగా పనిచేసే ఆదినారాయణ మృతిపట్ల ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చురుకైన నాయకుడిని కోల్పోయామన్నారు. ఆమె వెంట టీడీపీ సీనియర్‌నాయకులు ఎల్.నారాయణచౌదరి, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు రంగయ్య, దండు ఓబులేసు, మాజీ జడ్పిటిసి రామ్మూర్తినాయుడు, మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, పలువురు నాయకులు ఉన్నారు.

# లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు

## - జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి



జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, నవంబర్ 11, ప్రభాతవార్త**

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎవరైనా లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని శ్రీసత్యసాయిజిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు శనివారం జిల్లాపోలీస్ కార్యా లయంనుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలో బాణాసంచా విక్రయ లైసెన్స్‌లు కలిగిన దుకాణాల్లో మాత్ర మే విక్రయాలు చేయాలని, బాణాసంచా లెసెన్స్‌దారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతలమేరకు దుకాణాలు ఏర్పాటు చేసుకొని షాపుల వద్ద ఇసుక, నీరు, ఇతర అగ్నిమాపక సామాగ్రిని అందుబాటులోఉంచుకోవాలన్నారు. లైసెన్స్ లేకుండా ఎవరైనా టపాసులు తయారు చేసిన, విక్రయించినా, నిల్వ చేసినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమబాణాసంచా నిల్వలు, క్రయవిక్రయాలు జరుగుతుంటే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్‌పి తెలియజేశారు.

**జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు :** శ్రీసత్యసాయిజిఆల్ల ప్రజలకు మరియు జిల్లా పోలీస్ సిబ్బందికి ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి వేడుకలు అందరి జీవితాల్లో వెలుగులు రావాలని, చీకట్లను పారద్రోలి ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులు విరజిల్లాలని ఎష్‌పి ఆకాంక్షించారు. ప్రతి యేడాది జరుపుకునే ఈ దీపావళి పండుగను ఆనవాయితీగా బాణాసంచాను సరైన జాగ్రత్తలతో కాలుస్తూ, పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మరింత అప్రమత్తతో పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని ఎస్‌పి కోరారు.

**విద్యావిధానంలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ - ఎస్‌పి**



మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

భాతర దేశ విద్యావిధానంలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టిన మహనీయుడు, జాతీయ విద్యకు విశేష కృషి చేసిన భారత దేశ ప్రథమ విద్యామంత్రి స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వర్గీయ మౌలానా అబుల్‌కలాం ఆజాద్ 136వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ కాన్ఫరెన్స్‌హాలు నందు ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ, భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా నియమింపబడి, విద్యా విధానంలో ఎన్నో సంస్కరణలు తెచ్చి ఆయన విశేష కృషి చేశారన్నారు. ఖిలాఫత్ ఉద్యమం ద్వారా బ్రిటీష్ పాలకులకు ఎదురొడ్డి స్వాతంత్రపోరాటం లో విశేష సేవలు అందించారని, దేశ విభజనను వ్యతిరేకించడమేకాకుండా హిందూముస్లింల ఐక్యతకు అహరహం శ్రమించిన మహానీయుడన్నారు. అలాంటి మహనీయుని సేవలను మరువకూడదన్నారు. విద్యతో నే వివేకం పెరుగుతందని నినదించిన ఆయన స్పూర్తితో విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యశించి ఉత్తమ సమాజ స్థాపనకు కృషి చేయాలని ఎస్‌పి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, ఎఆర్‌డి ఎస్‌పి జడ్.విజయ్‌కు మార్, ఆర్‌ఐలు టైటాస్, రాజశేఖర్ రెడ్డి, నారాయణమూర్తి, ఆర్‌ఎస్‌ఐలు రాజు, వెంకటేశ్వరరావు, ప్రదీప్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

## - 100 సంవత్సరాల పండుగ వాతావరణంగా జరుపుకుంటున్న ప్రజలు



నూతన రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

**నల్లచెరువు, నవంబర్ 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బండ్రేపల్లి నుండి చెర్లోపల్లి రిజర్వాయర్ రోడ్డు వరకు రూ. 1.42 కోట్ల రూపాయలతో నిర్మించిన తారు రోడ్డును మరియు బండ్రేపల్లి గ్రామం నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిధులతో రూ. 10లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ కా ంక్రీట్ రోడ్లను కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నేడు మనం రూ. 1.52 కోట్ల రూపాయలతో 100 సంవత్సరాలు మన్నిక కలిగిన రోడ్లను నిర్మించుకున్నామన్నారు. దశాబ్దాల కాలం నుండి ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోనటువంటి దాదాపు 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్లను నిర్మించామన్నారు. పార్టీలకతీతంగా ప్రతి గ్రామానికి రహదారి నిర్మించి, అత్యవసర సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఒకనాడు జబ్బు పడిన వ్యక్తిని ఆసుపత్రికి తీసుకెళ్ళాలి అంటే జోలి కట్టి మోసుకెళ్ళే పరిస్థితి నుండి నేడు ప్రభుత్వం అందజేయూ అత్యవసర సేవలైన 108 వాహనంలో ఇంటి వద్ద నుండే తరలించే స్థాయికి తీసుకోచ్చామన్నారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి సహకారంతో మా గ్రామాలకు రోడ్లు వేయడంతో బండ్రేపల్లి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, సర్పంచ్ స్వర్ణలత, రమణారెడ్డి, ఆలయ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు కుర్లి జయచంద్రారెడ్డి, మండల కన్వీనర్ హైదర్‌వలి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, జేపిసి కన్వీనర్ రాజాశేఖర్, జిల్లా ప్రదాన కార్యదర్శి లక్ష్మీపతి యాదవ్, నాసు నరసింహులు, ఉత్తన్న, రామాంజి, చంద్రారెడ్డి, సోమిరెడ్డి, రఫీ, విశ్వనాథరెడ్డి, బోలే సుధాకర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతన తారు రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# దీపావళిని వినూత్నంగా జరుపుకున్న ఎస్పీ అన్బురాజన్

## మురికివాడల్లోని మున్సిపల్ పాఠశాల చిన్నారుల మధ్య దీపావళి సంబరాలు






చిన్నారితో మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్, పిల్లలకు మిఠాయిలు ఇచ్చి దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్పీ

**అనంతపురం, నవంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురం జిల్లా ఎస్పీ అన్బురాజన్ దీపావళి సంబరాలను శనివారం వినూత్నంగా జరుపుకున్నారు. మురికి వాడల్లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల పిల్లలతో దీపావళిని జరుపుకున్నారు. ఎన్టీఆర్ కాలనీలోని శికారి పిల్లలను తన ఛాంబరుకు రప్పించుకున్నారు. సుమారు 60 మంది పిల్లలకు జత బట్టలు, స్వీట్లు, టపాసులు అందజేశారు. వారితో కొంత సేపు ఎస్పీ ముచ్చటించారు. బాగా ఉన్నత చదువులు చదివవి భవిష్యత్తులో ఏ విభాగం అధికారులు అవుతారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి, డీసిఆర్బీ సిఐ విశ్వనాథచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : ఎస్పీ**

జిల్లా ప్రజలకు, పోలలీసు సిబ్బందికి ఎస్పీ అన్బురాజన్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి చీకట్లను పారదోలి ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులు నింపాలని ఆకాక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి జరుపుకునే పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణా సంచాను సరైన జాగ్రత్తలతో కాలల్చాలని సూచించారు.

# విద్యనేర్చుకో...వివేకం పెంచుకో..,

## - నినదించిన మహోన్నత సిద్ధాంతి అబుల్‌కలాం ఆజాద్,- జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్






మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్తకలెక్టర్, పాల్గొన్న అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా,నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:**

విద్య నేర్చుకో...వివేకం పెంచుకో... అనే నినాదంతో ప్రపంచాన్ని మార్చగలిగే శక్తి కేవలం విద్యకు మాత్రమే ఉందని, ధృఢంగా నమ్మిన సిద్ధాంతి స్వర్గీయ మౌలానా అబుల్‌కలాంఆజాద్ అని జిల్లాసంయుక్తకలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తిలోని కలెక్టరేట్ నందు స్వర్గీయ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతిని పురస్కరించుకొని జిల్లా సంయుక్త కలెక్టర టి.ఎస్.చేతన్, డిఆర్‌ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఆవుటాల రమణారెడ్డి, తదితరులు అబుల్‌కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగానివాళులర్పించారు. అనంతరం స్పందన సమావేశ మందరంలో ఏర్పాటు చేసిన సమావేశం నందు జిల్లాసంయుక్తకలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశంలో విద్యావ్యవస్థకు నాందిపలికి, విద్యావంతుల సమాజానికి పునాది వేసిన మహనీయుడు మౌలానా ఆజాద్ అని, దేశంలో విద్యావ్యవస్థకు బాటలు వేశారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగనో మ్హన్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కూడా పెద్దపీటవేసి పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నదన్నారు. కార్పొరేట్ విద్యకు ధీటుగా నాడు-నేడు పథకం ద్వారా పాఠవాలలను అన్ని విధాల తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అందువల్ల విద్యార్థులు తమ బంగారుభవిష్యత్తుకు విద్యయే మూలకారణమని గుర్తించాలన్నారు. ఖిలాఫత్ ఉద్యమంద్వారా బ్రిటీష్‌పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ దేశ ప్రేమికుడిగా, దేశవిభజనను వ్యతిరే కించి, హిందూ,ముస్లింల ఐక్యతకు కృషి చేసిన గొప్ప లౌకిక వాది ఆజాద్ అని భారతదేశానికిమొదటి విద్యా శాఖ మంత్రిగా సేవలందించిన అబుల్ కలాం ఆజాద్ జీవితం ఆదర్శనీయమైనదని జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలిపారు. అనంతరం వక్తలు ఆయనసేవలను కొనియాడాతూ ప్రసంగాలు చేశారు. ముఖ్యంగా దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన అందించిన సేవలు, దేశ ప్రథమ విద్యాశాఖ మంత్రిగా విద్యాభివృద్ధికి చేసిన విశేషకృషిని గురించి వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ప్రతినిధి మూర్తి, పుట్టపర్తి కో ఆప్షన్ మెంబర్ రఫీ, కదిరి మైనారిటీ నాయకులు సాదిక్, కొత్తచెరువు ఖాజీ అబ్దుల్ ఖయ్యూం, దర్గా మసీదు ముతవల్లి అతావుర్ రహిమాన్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ వార్డెన్ రఫీ, హాఫీజ్ షామీర్, ఎస్ఎస్ఎంఓ మాలిక్, బాషా, ఫయాజ్, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మైనారిటీ సంఘాల ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు మైనారిటీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సత్యసాయి జయంతి ఉత్సవాలకు రాష్ట్రపతి, గవర్నర్ రాక

**శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 11, ఫ్రభాతవార్త ప్రతినిధి:**

భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలను పురస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, రాష్ట్రగవర్నర్ అబ్దుల్‌నజీర్‌లు విచ్చేస్తుండడంతో పోలీస్ భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ప్రాథమికంగా ట్రస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులతో కలసి శనివారం పరిశీలించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, ఆర్‌డిఓ భాగ్యరేఖ, ట్రస్ట్ ప్రతినిధులతో కలసి భద్రతా ఏర్పాట్లపై ప్రాథమికంగా సమీక్షించారు. పుట్టపర్తి పట్టణంలో ఎక్కడెక్కడ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఎలా నియంత్రించాలి, తదితర విషయాలపై గత అనుభాలను దృష్టిలో ఉంచుకొని సత్యసాయి జయంతి వేడుకలను విజయవంతం చేసేందుకు ఇప్పటి నుండి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రముఖులు వచ్చే ప్రధాన రహదారులలో కాన్వాయ్ రూట్‌లు, పట్టణంలో ఎక్కడెక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తవచ్చు తదితరఅంశాలను ఎస్‌పిస్వయంగా ఆయాప్రాంతాలలో పర్యటించి తెలుసుకున్నారు. ఈ నెల 18 నుండి 24వ తేదివరకు సత్యసాయి జయంతి వేడుకలు జరుగనున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎస్పి ఆదేశించారు. ఎస్‌పివెంట డిఎస్‌పివాసుదేవన్, ఎఆర్‌డిఎస్‌పి జడ్‌విజయ్‌కుమార్, ఎస్‌బిసిఐ రవీంద్రారెడ్డి, పట్టణ సీఐ కొండారెడ్డి, ఆర్‌ఐ టైటాస్, ఎస్‌ఐ సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.